1

# మత్తయి:
# క్రీస్తు, రాజు

## శీర్షిక

"దేవుని వరము" లేక దానము అని అర్థమిచ్చే మత్తయి అను పేరుగల పుస్తకం రచయిత పేరును సూచిస్తున్నట్టు ఆది సంఘపు రచయితలు అన్నారు. అతడు యేసును కలిసికొనడానికి ముందు సుంకం వసూలు చేస్తుండేవాడు, మత్తయి అపొస్తలుల పన్నిద్దరిలో ఒకడయ్యాడు (మత్తయి 9:9నుండి.; 10:3; మార్కు 3:18; లూకా 6:15; అపొస్తలుల కార్యములు 1:13). అతడు లేవి అని కూడ తెలియబడ్డాడు (మార్కు 2:14; లూకా 5:27నుండి.).

## పూర్వ చరిత్ర

దేవుడు తన రాజ్యాన్ని స్థాపించిన సమయంవరకు గల ప్రపంచ చరిత్రను దానియేలు 2 యొక్క విగ్రహము సంగ్రహం చేసింది: బంగారు శిరస్సు బబులోను సామ్రాజ్యాన్ని; రొమ్ము భుజములు వెండి, మాదీయ పారసీక సామ్రాజ్యాన్ని; ఉదరము తొడలు ఇత్తడివి, గ్రీకు సామ్రాజ్యాన్ని; దాని మోకాళ్లు యినుపవి (పాదములు యినుము మట్టితో మిళితమైనవి), రోమా సామ్రాజ్యాన్ని సూచించాయి. పాత నిబంధన రచన ముగియు కాలానికి బబులోనీయులు మాదీయ పారసీకులచే ఓడింపబడ్డారు, యూదులు చెరనుండి తిరిగి వచ్చారు. పాత క్రొత్త నిబంధనల మధ్యగల 400 సంవత్సరాల కాలంలో మాదీయ పారసీక రాజ్యం వెంట గ్రీకు సామ్రాజ్యం వచ్చింది – మహా అలెగ్జాండరు లోకమంతటిని జయించాడు. అలెగ్జాండరు చనిపోయినప్పుడు, అతని భూ భాగం నాలుగు ముక్కలుగా విభాగింపబడింది: గ్రీసు, ఆసియా, ఐగుప్తు, సిరియా అనేవి ఆ భాగాలు. యూదుల భూ భాగము మొదట ఐగుప్తుచేతను, అటు తరువాత సిరియాచేతను వశపరచుకొనబడింది. సిరియా ఏలికలో ఒకని, అంటే Antiochus Epiphanes అనువాని విపరీత చర్యలు, మెక్కబీ తిరుగుబాటుకు, యూదుల స్వాతంత్ర్య కాలానికి దారితీశాయి. రోమా ఆధిపత్యంతో యూదుల భూ భాగం దాని క్రిందికి వచ్చింది. చరిత్రలో ఈ పాయింటు వద్ద, "కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను" (గలతీయులకు 4:4).

క్రొత్త నిబంధనలోని తొలి నాలుగు పుస్తకాలు ప్రభువైన యేసు జీవితాన్ని చిత్రిస్తాయి. ఈ నాలుగు రచనలు సువార్తలని తరచుగా పిలువబడతాయి. కాని అవి "సువార్త రచనలు" అని పిలువబడడం యుక్తంగా ఉంటుంది, ఎందుకంటే – సువార్త ఒక్కటే ఒక్కటి (మంచి వార్త). ఈ రచనలు తరచుగా "జీవిత చరిత్ర" అని విభాగింపబడతాయి,

కాని జీవిత చరిత్రల ప్రామాణిక నమూనాను అవి వెంబడింపవు. ఈ నలుగురు లేఖకుల ఉద్దేశం యేసు జీవితం యొక్క కాలక్రమ వర్ణన – జననంనుండి మరణంవరకు యివ్వడం కాదు. గాని, పరిశుద్ధాత్మ నడిపింపుచే, యేసు ఎవరు ఆయన ఈ లోకానికి ఎందుకు అరుదెంచారో చూపడానికి ఆయన జీవితంలోనుండి కొన్ని సంభవాలను వారు ఎన్నుకున్నారు. మొదటి మూడు రచనలను "ది సినాప్టిక్ గాస్పల్స్" అని అన్నారు, ఎందుకంటే అవి ఒకే విధంగా ఉంటాయి, దాదాపుగా అవి ఒకే కాలంలో వ్రాయబడి ఉండవచ్చు. యోహాను రచన వేరే ఉద్దేశం కొరకు వ్రాయబడింది, మొదటి మూడు తరువాత దాదాపు అనేక సంవత్సరాల తరువాత.

సువార్త యొక్క ప్రతి వర్ణనకు వ్యత్యాసమైన శ్రోతలు మనస్సులో ఉన్నట్టున్నారు; ప్రతిదానికి దాని ప్రత్యేకమైన నొక్కి చెప్పే విషయముంది. మత్తయి సందేశం ప్రత్యేకించి యూదా శ్రోతలకు ఉద్దేశింపబడినట్టుంది. దాని ప్రాథమిక ఉద్దేశం – పాత నిబంధన లేఖనాల్లో వాగ్దానం చేయబడిన మెస్సీయా నజరేయుడైన యేసేయని యూదులను ఒప్పించడం. మత్తయి 100పైన పాత నిబంధన లేఖనాలను కోట్ చేశాడు (1:23; 2:6, 15, 23; మొదలగునవి). "దావీదు కుమారుడు" వంటి యూదుల చిరపరిచితమైన ప్రయోగాలను అతడు ఉపయోగించాడు (1:1). తన రాజ్యాన్ని స్థాపించ వచ్చిన రాజుగా యేసుపై నొక్కి చెప్పబడింది. ఈ వచనాలలో "రాజ్యము" అనే పదం 55 సార్లు కన్పిస్తుంది.

అధ్యాయం 24 ప్రవచన రూపమైనదైనందున, ఈ రచన క్రీ.శ. 70లో యెరూషలేము నాశనం చేయబడక ముందు వ్రాయబడినట్టు న్యాయ సమ్మతంగా ఊహించబడింది. ప్రాచీన పారంపర్యం ప్రకారం, మొదటిగా వ్రాయబడిన సువార్త రచన మత్తయి.

**అవుట్‌లైన్**

I. పూర్వ గాథ, సిద్ధపాటు (1–4).

II. గలిలయ పరిచర్య (5–18).
   A. కొండమీద ప్రసంగం (5–7).
   B. అద్భుతములు (8:1–11:1).
   C. ఉపమానాలు (11:2–13:53).
   D. వ్యతిరేకత మరియు వెనుకకు తీసికొనుట (13:54–16:12).
   E. యేసు మరణం ఎదురు చూడబడింది (16:13–18:35).

III. చివరి పరిచర్య (19–28).
   A. యెరూషలేమునకు ప్రయాణం (19; 20).
   B. విజయోత్సవంగా ప్రవేశం (21:1–16).
   C. ఉపదేశం (21:17–25:46).
   D. చివరి గడియలు (26; 27).
   E. పునరుత్థానం, గ్రేట్ కమీషన్ (28).

**మత్తయి సువార్తనుండి పాఠాలు**

పాత నిబంధనలోని 39 పుస్తకాలలో దాఖలు చేయబడినట్టు గత కాలమంతటిలో దేవుడు జరిగిస్తూ వచ్చినవాటన్నిటికి ఈ రచనలు అతి ప్రాముఖ్యమైన పాఠాలు: యేసు దేవుని కుమారుడు, ఆయన ఈ లోకానికి అరుదెంచి మనకొరకు తన ప్రాణం పెట్టునంతగా మనలను ప్రేమించారు. ఈ సత్యములకు న్యాయ సమ్మతమైన వర్తింపు మన జీవితాలను ఆయనకు సమర్పించాలనేదే!

ఏదియెలాగున్నా, సువార్త రచనలు అభ్యాసంతో కూడిన ఉపదేశాలతో నింపబడ్డాయి. యేసును మహా బోధకునిగా చిత్రించిన మత్తయి సువార్త విషయంలో యిది ప్రత్యేకించి నిజమైయుంది. మత్తయి మాత్రమే కొండమీద ప్రసంగాన్ని దాఖలు చేశాడు (5–7). మత్తయిలో యితర రచయితలు వ్రాయని, 25వ అధ్యాయంలోని పదిమంది కన్యకలవంటి చాల ఉపమానాలు ఉన్నాయి.

వాగ్దానం చేయబడిన రాజ్యము సంఘమేనని కూడ మత్తయి రచన అంటుంది (16:18, 19). రాజైన యేసు తన రాజ్యాన్ని స్థాపించ వచ్చినందున, దేవుని ఏర్పాటులోను, ఉద్దేశంలోను సంఘం యొక్క ప్రాముఖ్యతను గూర్చి యిది చెప్పుతుంది!

ప్రభువైన యేసు మనుష్యులకిచ్చిన మహా గొప్ప సవాలులలో ఒకటితో మత్తయి ముగిస్తుంది: "కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుచు … బాప్తిస్మమిచ్చుచు …" (28:19). ఆది సంఘం ఈ సవాలును విజయవంతంగా ఎదుర్కొంది. మనం ఎదుర్కొంటున్నామా?

---

## "డెబ్బది ఏళ్ల మారులమట్టుకు" (మత్తయి 18:21-35)

తన ప్రజలు క్షమా హృదయం కలిగియుండడం అనేది యేసు యొక్క కార్యక్రమములో ప్రాముఖ్యమైన భాగమైయుంది. కనికరము లేని దాసుడు అనే ఉపమానంలో యిది స్పష్టంగా కన్పిస్తుంది. ఇది మత్తయిచేతనే వ్రాయబడింది.

I. క్షమాపణ ఉపదేశింపబడింది: పేతురు ప్రశ్న (18:21, 22).
  A. పేతురు ప్రశ్న (21 వ.): "ఏడు మారులు" ఎందుకు? క్షమాపణను గూర్చి మాట్లాడినప్పుడు యేసు ఆ అంకెను ఉపయోగించినందున కావచ్చు (లూకా 17:4).
  B. ప్రభువువారి జవాబు: "డెబ్బది ఏళ్ల మారులు" (22 వ.).
    1. క్షమాపణ మీద ఆయన హద్దులు నియమించలేదు, కాని యింత గొప్ప మొత్తం దాన్ని నొక్కి చెప్పుతుంది.
      ఎ. క్షమించడం మనం అలవాటు చేసికోవాలి.
      బి. మనకు చేసిన తప్పులను "లెక్కించ ప్రయత్నించడం" హాస్యాస్పదం! (1 కొరింథీయులకు 13:5 గమనించు, NIV.)
    2. తన సంఘం కొరకైన యేసు సంకల్పంలో క్షమాపణ

ప్రాముఖ్యమైన భాగమై ఉంది (6:14, 15; లూకా 6:37; ఎఫెసీయులకు 4:31, 32; కొలొస్సయులకు 3:13).

II. క్షమాపణ ఉదహరింపబడింది: కనికరములేని దాసుని ఉపమానం (18:23-35).

A. ఉపమానంలోని తారతమ్యం యిద్దరు అచ్చియున్నవారి మధ్య.

1. 10,000 తలాంతులు అనేది నేటి మొత్తంలో - తలాంతు 3,600 అనడం మౌఢ్యం కావచ్చు. తెలుగులో ఉదహరింపబడినట్టు - 3,60,00000 కనికరములేని దాసుడు క్షమించబడగా, తనకు అచ్చియున్న ఒకనికి అతడు రూ 50/ క్షమించలేకపోయాడు.

2. పాయింటు: మనం పాపం చేసి రుణపడినది మనం ఎన్నడూ చెల్లింపలేకయున్నాం, కాని దేవుడు మనకు "ఉచిత వరమును" ఆయన మనలను క్షమించునప్పుడు మనకు ప్రసాదించాడు (రోమా 6:23). అందువలన, మనపట్ల చేయబడే తప్పులను మనం క్షమించ సిద్ధపడియుండాలి.

B. ఉపమానంలోని గొప్ప పాఠాలు:

1. దేవుని కృప లేకుంటే మనుష్యుని నిరీక్షణ లేని స్థితిని ఉపమానం నొక్కి చెప్పింది.

2. క్షమించబడినవారు క్షమించుచుతూ ఉండనవసరతను అది ఉపదేశిస్తుంది (35 వ.)!

III. క్షమాపణ చర్చించబడింది: కొన్ని అభ్యాస సంబంధమైన సంగతులు.

A. క్షమించడం అంటే ఏమిటి? అక్షరార్థంగా, మనం "క్షమించి మరచిపోగలమా"? లేదు. అక్షరార్థంగా, దేవుడు సహితము "క్షమించి మరచిపోడు." (అలా కాకపోతే, క్షమింపబడిన పాపములను దాఖలు చేసిన ఆదికాండ గ్రంథం మనకు ఉండదు.) ఆయన మన "పాపములను ఎన్నడూ జ్ఞాపకము చేసికొనను" అన్నప్పుడు (యిర్మీయా 31:34ను చూడు), ఆ పాపములు జరుగలేదన్నట్టు ఆయన భావిస్తాడు, అలా చేయ మనం నేర్చుకోవచ్చు. క్షమాపణ వాస్తవానికి రెండు అంచెలుగా జరుగుతుంది.

1. కొద్దిసేపటి క్షమాపణ, లేక వెంటనే జరిగే క్షమాపణ, దీన్ని మన లేఖన భాగం నొక్కి చెప్పుతుంది. మిగిలిన సంగతులలో, దీని అర్థం:

ఎ. గతాన్ని లేవనెత్తకుండుటకు మనం తీర్మానం చేసికొన్నాం; అది మన బాంధవ్యాన్ని బాధింపకుండ చూచుకొన

ప్రయత్నిస్తాం. "అందరితో సమాధానంగా ఉంటాం" (రోమా 12:18).

బి. పగ తీర్చుకొనకుండ తీర్మానించుకుంటాం. ఆలాటి విషయాలను దేవుని చేతుల కప్పగిస్తాం: "పగతీర్చుట నా పని, నేనే ప్రతిఫలమునిత్తును అని **ప్రభువు** అన్నాడు" (రోమా 12:19).

సి. మనం క్షమించినవాని క్షేమం కోరతాం; అతనికి మేలు చేస్తాం. రోమా 12:20 యిలా అంది, "కాబట్టి, నీ శత్రువు ఆకలిగొనియుంటే అతనికి భోజనము పెట్టుము, దప్పిగొనియుంటే దాహమిమ్ము; ఆలాగు చేయుట వలన అతని తలమీద నిప్పులు కుప్పగా పోయుదువు."

2. దీర్ఘ కాలపు క్షమాపణకు కాలం పట్టుతుంది.

ఎ. ఏమి సంభవించనట్టు క్షమించిన వ్యక్తిని మనం చూడ కొనసాగుతాం. మనం మన ఫీలింగ్స్ మీద పనిచేస్తూ దేవుని సహాయాన్ని వేడుకుంటాం.

బి. జరిగిన సంభవాన్ని బాధ లేకుండ జ్ఞాపకం చేసికోగలిగినప్పుడు క్షమాపణ విధానం సంపూర్తియౌతుంది.

B. క్షమాపణ నీకు ఏమి చేయగలదు:

1. నీ హృదయంలోనుండి పగ దూరం చేయబడుతుంది (హెబ్రీయులకు 12:15 చూడు).
2. అది నిన్ను స్వతంత్రునిగా చేస్తుంది. (పగ నీ ఆత్మను నీవు తిననిస్తే, ఆ పగ నీ జీవితాన్ని వశపరచుకొనేలా నీవు చేస్తావు!)
3. అది నీకు ఆత్మ సంబంధంగాను, ఉద్వేగపరంగాను, భౌతికంగాను సహాయం చేస్తుంది.
4. అది నీకు సంతుష్టిని సమాధానాన్ని తెస్తుంది.

ముగింపు

ఈ పాఠాన్ని సొంతం చేసికో, ఎవరిని క్షమించుమని దేవుడు నిన్ను కోరుతున్నాడు?